10 ANNIVERSARY Celebration
www.tmedia.net.in

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 90
పేజీలు : 3

ఆదివారం 19.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## గరీబ్‌రథ్ రైలులో మంటలు

### మూడు బోగీలు దగ్ధం

**టీ మీడియా ,అక్టోబర్18 , ఢీల్లి :**
పంజాబ్‌లోని సర్‌హింద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఓ రైలులో అగ్నిప్రమాదం సంభవించింది. అమృత్‌సర్-సహర్ష గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లోని ఓ ఏసీ బోగీలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలియజేశారు.



అమృత్‌సర్ నుంచి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు.బోగీలో పొగ వస్తున్నట్లు గుర్తించిన ప్రయాణికులు రైలును నిలిపివేశారు. అనంతరం అధికారులకు సమాచారం ఇవ్వగా, వెంటనే అక్కడకు చేరుకుని ప్రయాణికులను బోగీ నుంచి ఖాళీ చేయించారు. ఫైర్‌ఇంజిన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. అనంతరం ప్రయాణికులను మరో కోచ్‌లోకి తరలించారు. మంటలు వ్యాపించిన బోగీని తొలగించి రైలు ప్రయాణానికి మార్గం సుగమం చేశారు. అయితే ఈ ప్రమాదంలో ఒకరు గాయపడినట్లు తెలుస్తోంది.

## బీహార్ ఎన్నికల్లో..

# హిందుత్వ అజెండా



- బీజేపీ అగ్రనేతల వ్యాఖ్యలు ఆ అంశాలపైనే
- సెక్యూలర్ వాదిగా పేరున్న నీతీశ్

**టీ మీడియా , అక్టోబర్ 18 , ఢిల్లీ బ్యూరో :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మళ్లీ హిందుత్వమే బీజేపీ ప్రధాన అజెండానా ? సెక్యూలర్ వాదిగా పేరున్న నీతీశ్ ఇతర వర్గాలను ఆకట్టుకుంటే, హిందుత్వంతో మెజారిటీ హిందూ ఓటర్ల మనసులను గెలుచుకోవాలని కమలదళం యోచిస్తోందా? అంటే, తాజా పరిణామాలు 'అవును' అనే సంకేతాలే ఇస్తున్నాయి. ఇటీవలే పలువురు ప్రముఖ బీజేపీ అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, దిల్లీ సీఎం రేఖాగుప్తా, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ చేసిన వ్యాఖ్యలన్నీ 'హిందుత్వ' కోణంలోనే ఉన్నాయి. ఇంతకీ వారు చేసిన కామెంట్స్ ఏమిటి ? హిందుత్వ అంశాలతో కూడిన ప్రచార అజెండా బీజేపీకి కలిసొస్తుందా ? రాష్ట్రంలోని హిందూ ఓటర్లపైనే బీజేపీ ఫోకస్ ఉందా ? ఈ కథనంలో చూద్దాం.

### బీజేపీ మేనిఫెస్టోలు, యాత్రల్లోనూ 'హిందుత్వం'

అవి లోక్‌సభ ఎన్నికలైనా, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలైనా బీజేపీ మేనిఫెస్టోలలో హిందుత్వ అంశాలకు తప్పకుండా చోటు, ప్రాధాన్యత ఉంటుంది. మొదటి నుంచీ అయోధ్య, కాశీ, మధురలలో ఆలయాల నిర్మాణ అంశం బీజేపీ మేనిఫెస్టోలో ఉంటూ వచ్చింది. దీని ప్రకారమే అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మార్గాన్ని సుగమం చేసింది. మతపరమైన అంశాలతో యాత్రలు నిర్వహించిన ట్రాక్ రికార్డు కూడా బీజేపీకి ఉంది. గతంలో బీజేపీ దిగ్గజ నేత ఎల్‌కే అద్వానీ నేతృత్వంలో బిహార్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల్లో మతపరమైన యాత్రలు జరిగాయి. ఈనేపథ్యంలో ప్రస్తుత బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ హిందుత్వ ఎజెండాను బీజేపీ తెరపైకి తెచ్చిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

### అమిత్ షా వ్యాఖ్యలతో అలా మొదలైంది

ఈ ఏడాది ఆగస్టులో బిహార్‌లోని సీతామర్హి జిల్లా పునౌరా ధామ్‌లో సీతామాత ఆలయ నిర్మాణానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునాది రాయి వేశారు. అసెంబ్లీ పోల్స్‌కు సరిగ్గా కొన్ని నెలల ముందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అనేది వ్యూహాత్మక అంశమేనని రాజకీయ పండితులు అంటున్నారు. ఆ కార్యక్రమంలో అమిత్‌షా మాట్లాడుతూ, 'రాముడు అనగానే అయోధ్య గుర్తుకొస్తుంది. సీతామాత అనగానే సీతామర్హి గుర్తుకొస్తుంది. సీతామాతకు అంకితమిచ్చే ఆ ఆలయం యావత్ బిహార్ ప్రతిష్ఠను పెంచుతుంది' అని వ్యాఖ్యానించారు. అనంతరం రాష్ట్రంలోని సారన్‌లోనూ కేంద్ర హోంమంత్రి ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 'శ్రీరాముడు 500 సంవత్సరాలు ఒక గుడిసెలో నివసించారు. ప్రధాని మోదీ స్వయంగా అయోధ్యలో రామాలయానికి శంకుస్థాపన చేశారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ పనులనూ మోదీజీ పర్యవేక్షించారు. ఇప్పుడు బిహార్‌లోని పునౌరా ధామ్‌లో సీతామాత కోసం భవ్య మందిరాన్ని నిర్మిస్తాం' అని షా పేర్కొన్నారు.

### హిందుత్వ అజెండాపైనే దిగ్గజ నేతల ఫోకస్

అమిత్‌షా కామెంట్స్‌కు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అమలు చేసే అజెండాతో లింక్ ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇటీవలే బీజేపీ అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీల్లో సీఎంలు యోగి, రేఖ, మోహన్ చేసిన వ్యాఖ్యలను సైతం, షా కామెంట్స్‌కు కొనసాగింపుగానే చూడాల్సి ఉంటుందన్నారు. ఓటర్లను హిందుత్వ అజెండాతో అనుసంధానించాలని బీజేపీ యత్నిస్తున్న తీరుకు ఇవి నిదర్శనాలని అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన రామాయణ సర్క్యూట్ ప్రాజెక్టులో బిహార్‌లోని సీతామర్హి, బక్సర్, దర్భంగ ఉన్నాయి. ఈ అంశాన్ని సైతం హిందూ ఓటర్లలోకి బలంగా తీసుకెళ్లేందుకు బీజేపీ నేతలు యత్నించే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు.

### అభివృద్ధి x బురా : సీఎం యోగి

బిహార్‌లోని దానాపూర్ అసెంబ్లీ స్థానం బీజేపీ అభ్యర్థి రామ్‌కృపాల్ యాదవ్, సహర్సా బీజేపీ అభ్యర్థి అలోక్ రంజన్ ఝా అక్టోబర్ 16న నామినేషన్లు వేశారు. ఈసందర్భంగా వారు నిర్వహించిన ర్యాలీలలో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి వర్సెస్ బురా? అనే కోణంలో ఆయన కామెంట్స్ చేయడం గమనార్హం. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుటుంబాన్ని మాత్రమే అభివృద్ధి చేసుకున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ దేశంలోని 140 కోట్ల మంది ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని యోగి తెలిపారు. 'బురా? ధరించిన మహిళలు విదేశాల్లో తీర్థయాత్రలకు వెళ్లే క్రమంలో ఎయిర్‌పోర్టు తనిఖీల్లో మొహాన్ని చూపిస్తారు. కానీ ఓట్లు వేసేటప్పుడు వారి మొహాన్ని చెక్ చేయొద్దని విపక్ష పార్టీలు వాదిస్తున్నాయి. అలాంటి పార్టీలకు ఓటర్లు దూరంగా ఉండాలి. అక్రమంగా ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు యత్నిస్తున్నాయి. దేశ అభివృద్ధి కోసం పరితపించే బీజేపీకి ప్రజలు అండగా నిలవాలి' అని ఉత్తరప్రదేశ్ సీఎం కామెంట్ చేశారు. ఈవిధంగా ఓ మైనారిటీ వర్గాన్ని ఆయన టార్గెట్‌గా చేశారు. తద్వారా హిందూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు.

### అశోక్ ధామ్ ఆలయం, ఛట్ పూజ

సీఎం రేఖా గుప్తాబిహార్ ఉప ముఖ్యమంత్రి, లఖీసరాయ్ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా నామినేషన్ ర్యాలీలో దిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా సైతం హిందుత్వ అంశాలనే ప్రధానంగా ప్రస్తావించారు. లఖీసరాయ్‌లోని ప్రసిద్ధ అశోక్ ధామ్ ఆలయాన్ని కీర్తిస్తూ, బిహార్ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఛట్ పూజను ప్రస్తావిస్తూ ఆమె తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రధాని మోదీకి బిహార్‌తో బలమైన అనుబంధం ఉందన్నారు. గత 11 ఏళ్లలో 58 సార్లు రాష్ట్రంలో మోదీ పర్యటించారని ముఖ్యమంత్రి రేఖాగుప్తా గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు గిరిరాజ్ సింగ్, జితన్ రామ్ మాంఝీ కూడా ఈ సభలో ప్రసంగించారు.

### ఇప్పుడు మధురవంతు సీఎం మోహన్ యాదవ్

బిహార్‌లోని దానాపూర్ స్థానంలో రామ్‌కృపాల్ యాదవ్, కుమ్రార్ స్థానంలో సంజయ్ గుప్తా, విక్రమ్ స్థానంలో సిద్ధార్థ్ సౌరవ్‌లు బీజేపీ తరఫున నామినేషన్లు దాఖలు చేశారు. ఈసందర్భంగా ఆయా చోట్ల నిర్వహించిన ర్యాలీల్లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడారు. ఆయన ప్రసంగాలన్నీ హిందుత్వం చుట్టూనే తిరిగాయి. అయోధ్య తర్వాత ఇప్పుడు మధుర వంతు వచ్చిందని, మధురలోని కన్నయ్య చిరునవ్వులు చిందిస్తున్నాడని సీఎం మోహన్ యాదవ్ పేర్కొన్నారు. రామ్‌కృపాల్ యాదవ్ తొలిసారి దానాపూర్ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కుమ్రార్ స్థానంలో సంజయ్ గుప్తా తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. విక్రమ్ స్థానంలో బీజేపీ తరఫున పోటీచేస్తున్న సిద్ధార్థ్ సౌరవ్ గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా....

# బీసీ బంద్







- రహదారుల దిగ్బంధం..
- బయటకురాని బస్సులు.
- కిందపడిపోయిన వీహెచ్

**టీ మీడియా , అక్టోబర్ 18 ,హైదరాబాద్ బ్యూరో :** స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా బీసీ ఐకాస నిర్వాహించిన రాష్ట్ర బంద్‌ను విషయం తెలిసిందే. బీసీ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం టీజేఎస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతో పాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ఆదివాసి, గిరిజన, మైనార్టీ సంఘాలతో పాటు అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ఇచ్చారు. బంద్ సందర్భంగా బీసీ సంఘాల నేతలు తెల్లవారు జామునే రోడ్లపైకి వచ్చి బంద్‌లో పాల్గొన్నారు. ఉదయాన్నే ఆయా జిల్లాల్లోని బస్ డిపోల వద్ద బీసీ సంఘాల నేతలు బైటాయించారు. బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. దీంతో ఆర్టీసీ బస్సులు

మిగతా 2లో..



# రామసేనుడు, హరిసేనుడు..

- నవ్వులు పూయించిన సీఎం రేవంత్ రెడ్డి
- గ్రూప్-2 అభ్యర్థులకునియామక పత్రాలు

**టీ మీడియా అక్టోబర్ 18,హైదరాబాద్ బ్యూరో :** గ్రూప్-2కు ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ప్రజా పాలనలో కొలువుల పండుగ పేరుతో ఈ కార్యక్రమం జరిగింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నాయకులు, అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సీఎం రేవంత్.. తనదైన స్టైల్ లో ఓ కథ చెప్పారు. రామసేనుడు, హరిసేనుడు అంటూ కథ చెప్పి నవ్వులు పూయించారు. ఇంతకీ సీఎం రేవంత్ రెడ్డి ఏం కథ చెప్పారు, అందులో సారాంశం ఏంటి%\%అభ్యర్థులతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గతంలో ఉన్న పరిస్థితిని ఒక చిన్న ఉదాహరణ ద్వారా మీకు చెప్పదలుచుకున్నా.. ఎందుకంటే రేపటి నుంచి మీరు

మిగతా 3లో..

## కాక రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

- ప్రభుత్వ వ్యతిరేకతపై గులాబీ ఆశలు
- గెలుపే లక్ష్యంగా పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు

**టీ మీడియా , అక్టోబర్ 18 ,హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్‌లో గెలుపు కోసం ప్రతిపక్ష బీఆర్?ఎస్? గెలుపే లక్ష్యంగా వ్యూహప్రతివ్యూహాలు రచిస్తోంది. సిట్టింగ్ సీటును కైవసం చేసుకోవాలని ప్రచారాన్ని ప్రారంభించింది. అభ్యర్థి ఎంపికలోనూ ఆచితూచి వ్యవహరించిన బీఆర్?ఎస్? పార్టీ మాగంటి గోపినాథ్ సేవలకు గుర్తుగా ఆయన సతీమణి సునీతను అభ్యర్థిగా ప్రకటించింది. సానుభూతి ఓట్లతో పాటు గతంలో బీఆర్?ఎస్? పార్టీ చేసిన అభివృద్ధి పనులపైనే అధికంగా ఆధారపడింది. కాగా అభ్యర్థి ప్రకటనకు ముందే బీఆర్?ఎస్? వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్? డివిజన్ల వారీగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. కార్యకర్తలను ఎన్నికలకు సన్నద్ధం చేశారు.


### సీనియర్ నేతలను ఇంఛార్జ్‌లుగా

ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీని కొనసాగిస్తూనే ఓటర్లతో టచ్‌లో ఉండాలని పార్టీ బూత్ కమిటీలకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నిక పర్యవేక్షణ కోసం కేటీఆర్? హరీశ్‌రావు సహా జిల్లాకు చెందిన ముగ్గురు మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావుగౌడ్, మహమూద్ అలీతో వార్‌రూం ఏర్పాటు చేసి ఉపఎన్నికను పర్యవేక్షిస్తున్నారు. దాంతో పాటు డివిజన్ల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలను ఇంఛార్జ్‌లుగా నియమించారు.

### ఓటర్లకు పార్టీ నేతలు వివరణ

పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడంతో పాటు జీహెచ్?ఎంసీ పరిధిలో ఓటు బ్యాంకు చెక్కుచెదర్లేదని నిరూపించేందుకు బీఆర్?ఎస్? భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూనే కేసీఆర్ ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజనాలను ఓటర్లకు పార్టీ నేతలు వివరిస్తున్నారు. దాంతోపాటు దివంగత మాగంటి గోపీనాథ్ సేవలను ఓటర్లకు గుర్తు చేస్తున్నారు. అభ్యర్థి సునీత సైతం ఇంటింటికెళ్లి గోపినాథ్ సేవలను వివరిస్తున్నారు. మాగంటి గోపినాథ్ ఇద్దరు కుమార్తెలూ తల్లి గెలుపును భుజాన వేసుకున్నారు. కాలికి దెబ్బతగిలనా లెక్క చేయకుండా గోపినాథ్ కుమార్తె ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

**ఓటర్లతో టచ్?లో ఉండాలని సూచన :** జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ప్రచార బాధ్యతలను పర్యవేక్షిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు ఎప్పటికప్పుడు డివిజన్ ఇంఛార్జులు, నేతలకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. కాంగ్రెస్ బాకీ కార్డుల ద్వారా చేస్తోన్న ప్రచారానికి ప్రజల్లో మంచి స్పందన వస్తోందని దాన్ని కొనసాగించాలని పార్టీ పిలుపునిచ్చింది. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్ర చేయాలని బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో టచ్‌లో ఉండాలని సూచించింది. ప్రచారం చివరి దశలో ముఖ్యనేతల రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించింది. కాగా బీఆర్ఎస్ పార్టీకి గోపీనాథ్ సేవలు, ఆయన మరణం, ఆ కుటుంబంపై సానుభూతి కొంతమేర కలిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.




### గెలుపే లక్ష్యంగా 3 ప్రధాన పార్టీలు

రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్?ఎస్?లకు తామే ప్రత్యామ్నాయం అంటున్న భారతీయ జనతా పార్టీ సైతం ఉపఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2 స్థానాల్ని కైవసం చేసుకున్న కాషాయ పార్టీ అదే ఉత్సాహంతో సత్తాచాటాలని యోచిస్తోంది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండటంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాషాయ శ్రేణులు విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నాయి.

### బీజేపీ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం బీజేపీ మానిటరింగ్ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావులతో కమిటీ ఏర్పాటు చేశారు. దాంతోపాటు అసెంబ్లీ పరిధిలో అనేక సన్నాహక సమావేశాలను బీజేపీ ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు మన్ కీ బాత్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సైతం ఈ సమావేశాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.

### గెలుపు కోసం బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు

జూబ్లీహిల్స్‌లో గెలుపుకోసం కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, జాతీయ నేతలను ఎన్నికల ప్రచార బరిలో దించాలని బీజేపీ భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నేతల ప్రచారంతో పాటు టీడీపీ, జనసేన ఓటు బ్యాంకు బీజేపీకి కలిసివస్తుందని రాష్ట్ర నాయకత్వం నాయకత్వం లెక్కలు వేసుకుంటుంది. దీనికి తోడు కాంగ్రెస్, బీఆర్?ఎస్? ప్రచార వ్యూహాలకు ప్రతి వ్యూహాలతో ప్రచారాన్ని హోరెత్తించాలని భావిస్తోంది.

### సవాలుగా తీసుకున్న 3 ప్రధాన పార్టీలు

మొత్తంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపును 3 ప్రధాన పార్టీలు సవాలుగా తీసుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వాయిదా పడటంతో ఈ 3 పార్టీలు ఇక్కడే సర్వశక్తులు ఒడ్డి తమ భవిష్యత్ రాజకీయ లక్ష్యాలకు రాచబాట వేసుకునేందుకు సిద్ధమయ్యాయి. అందుకే కాంగ్రెస్, బీఆర్?ఎస్?, బీజేపీలు ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవట్లేదు. ఇంతటి ప్రతిష్ఠాత్మక పోరులో జూబ్లీహిల్స్ ఓటర్లు ఏ పార్టీకి పట్టం కడతారో నవంబర్ 14న తేలనుంది.

## వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యం



**టీమీడియా , అక్టోబర్ 18 , హైదరాబాద్ :** రేషన్‌కార్డులో కొడుకు పేరు నమోదు కోసం శంషాబాద్‌కు వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిన తల్లీకొడుకు అదృశ్యమైన ఘటన శుక్రవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్నగోల్కొండ గ్రామానికి చెందిన కమ్మరి మౌనిక(30)ఆమె కొడుకు మణివర్ధన్ ఇద్దరు ఈ నెల 15న శంషాబాద్‌కు వెళ్లి కొడుకు పేరు రేషన్‌కార్డులో నమోదు చేసుకొని వస్తానని చెప్పిన ఆమె ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం భర్త బ్రహ్మచారి షాబాద్ మండలంలోని చదన్‌వెల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తిపై అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ హత్య..

### డీజీపీ సీరియస్



**టీమీడియా , అక్టోబర్ 18 , హైదరాబాద్:** పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లిన సీసీఎస్ కానిస్టేబుల్‌ను ఓ దొంగ కత్తితో పొడిచి చంపేశాడు. నిజామాబాద్‌లో జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సీరియస్ అయ్యారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితులను పర్యవేక్షించాలని మల్టీజోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశించారు. మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించాలన్నారు. వారికి అవసరమైన సహాయం చేయాలని సూచించారు. అంకిత భావంతో పనిచేస్తున్న కానిస్టేబుల్ ప్రమోద్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.చైన్‌స్నాచర్ రియాజ్‌పై నిజామాబాద్ సీసీఎస్‌కు సమాచారం వచ్చింది. దీంతో సీసీఎస్ ఎస్ఐ భీమ్‌రావు, కానిస్టేబుల్ ప్రమోద్(48) కలిసి బైక్‌పై బయల్దేరారు. ఖిల్లా ప్రాంతంలో అతడిని పట్టుకున్న పోలీసులు.. తనిఖీ చేయకుండానే ఠాణాకు తీసుకెళ్లేందుకు తమ బైక్‌పై ఎక్కించుకున్నారు. వినాయక్‌నగర్ వద్ద నిందితుడు కత్తి తీసి కానిస్టేబుల్ ప్రమోద్‌ను పొడిచి పరారయ్యాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రమోద్‌ను దవాఖానకు తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు.



## రిజర్వేషన్ అమలు చేయాలనీ రాస్తారోకో

**టీ మీడియా, అక్టోబర్ 18, ఓదెల:** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామములో బీసీలకు మద్దతుగా 42% రిజర్వేషన్ కల్పించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఒక గంట పాటు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున్న నినాదాలు చేయడం జరిగింది 42% రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడంజరిగింది.పోత్కపల్లి ఎస్ఐ పోలీసులతో వచ్చి ఆందోళన కార్యక్రమాన్ని విరమింపజేశారు. అనంతరం ఓదెల మండలంలోని అన్ని గ్రామాలలో వాణిజ్య వ్యాపార పాఠశాలలు కాలేజీలు బంద్ చేయించడం జరిగింది.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండలం అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రెడ్డి శ్రీనివాస్ గౌడ్,చర్లపల్లి సురేష్ గౌడ్,బినవేణి పర్శరాములు,గోవిందుల ఎల్లస్వామి,వేయిగాండ్ల తిరుపతి,గడ్డం అజయ్,జీల రాజు,గట్టు వినయ్ గౌడ్, మారెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ చైర్మన్ మృతి

### -పాడే మోసిన మంత్రి అడ్లూరి

**టీ మీడియా, అక్టోబర్ 18, ఓదెల:**పెద్దపల్లి జిల్లా జూలపెల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గండు సంజీవ్ గుండెపోటుతో మృతిచెందగా, ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయరమణరావు కాచాపూర్ గ్రామానికి చేరుకుని గండు సంజీవ్ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గండు సంజీవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 42శాతం రిజర్వేషన్‌పై పోరాటం ఆగదు

### బీసీ జేఏసీ బంద్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ

**టీ మీడియా, అక్టోబర్ 18,అచ్చంపేట:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు పోరాటం ఆగదని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం అచ్చంపేటలో బంద్ ప్రశాంతంగా జరిగింది. అంబేద్కర్ చౌరస్తాలో చేసిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడారు.. బీసీ సంఘాలు, అఖిలపక్ష పార్టీలు పిలుపుమేరకు అచ్చంపేట పట్టణంలో నియోజకవర్గంలో బంద్ విజయవంతమైందన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు జరగాలని ధర్నా నిర్వహించడం జరిగిందని, ఈ యొక్క ధర్నాలో వంద మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరగాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి, అమలు కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపారని, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపు లేదని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చాలా బాధగా ఉందన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదని ఆయన అన్నారు. అఖిలపక్ష బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం అభినందనీయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్, బిజెపి, అన్ని కుల సంఘాలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నాయి.

### ఉద్యోగుల ఆధార్, ఫోన్ నంబర్లు

# ఇవ్వనివారికి 'ఈ నెల జీతం రాదు'

**టీ మీడియా ,అక్టోబర్18 , హైదరాబాద్ :** ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులందరి ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లు కార్యాలయాల్లో లేవా? వాటిని ఆన్‌లైన్ పోర్టల్‌లో కూడా నమోదు చేయలేరా? ఈ వివరాలు ఇవ్వని వారికి ఈ నెల జీతం రాదంటూ ఆర్థికశాఖ అన్ని ప్రభుత్వశాఖల అధిపతులను హెచ్చరించింది. అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10 లక్షల 14 వేల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, వారి హోదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెల 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)లో నమోదు చేయాలని గత నెల సెప్టెంబరులో ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా పోర్టల్?లో నమోదు చేయలేదు.

### వివరాలివ్వకుంటే జీతాల బిల్లును ఆమోదించం

ఈ క్రమంలో వివరాలివ్వని ఉద్యోగుల జీతాల బిల్లులు ఈ నెలలో ఆమోదించే ప్రసక్తే లేదని ఆర్థిక శాఖ హెచ్చరించింది. 5.21 లక్షల మంది శాశ్వత ఉద్యోగులకు గాను 2.22 లక్షల మంది, 4.93 లక్షల మంది తాత్కాలిక ఉద్యోగులకు గాను 2.74 లక్షల మంది వివరాలు మాత్రమే నమోదయ్యాయి. ఉదాహరణకు విద్యుత్ శాఖలో 95,394 మంది ఉద్యోగులు ఉంటే, కేవలం 53, ఎస్సీ సంక్షేమ శాఖలో 14,267కి 2,223, పోలీసు శాఖలో 1,04,189కి 48,383 మంది వివరాలనే పోర్టల్?లో అప్‌లోడ్ చేశారు. ఏ ఒక్క శాఖ కూడా వందశాతం ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు.

### ఎందుకోసం చేయాలంటే

ఉద్యోగుల సమగ్ర వివరాలన్నీ లేకపోవడంతో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఎప్పుడూ ఫిర్యాదులు అందుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్లతో వేతనాలు డ్రా చేస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో పేరు, ఆధార్, సెల్ నంబర్లతో పోల్చిచూస్తే ఎంత మంది ఉద్యోగులు ఉన్నారనే స్పష్టమైన వివరాలు తెలుస్తాయని భావించి వివరాలు పంపాలని కోరగా పలు కార్యాలయాలు అసలు స్పందించడం లేదు. ప్రభుత్వ ధనం వృథా అవుతుందనే అధికారులు ఈ ప్రక్రియను చేపట్టారు. పోర్టల్?లో ఉద్యోగుల వివరాలను నమోదు చేయడం వల్ల వృథాను అరికట్టవచ్చు.

### ప్రతి నెల అప్‌లోడ్ అయితేనే

వేతనం వచ్చే నెల ఒకటో తేదీన విడుదల కావాలంటే ప్రతి ఉద్యోగి వివరాలు కచ్చితంగా పంపి తీరాలని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఇలా ప్రతినెల పదో తేదీలోగా ఉద్యోగుల వివరాలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని వెల్లడించింది. కేవలం శాశ్వత (రెగ్యులర్) ఉద్యోగులే కాకుండా, రోజువారీ వేతనంపై పనిచేసే వారు, కాంట్రాక్టు (ఒప్పంద), గెస్ట్, గంటల ప్రాతిపాదికన పనిచేసే వారు, పొరుగు సేవల ఉద్యోగులు తదితర అన్ని రకాల ఉద్యోగుల వివరాలన్నీ ఐఎఫ్ఎంఎస్ ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొంది. వాటిని సంబంధిత శాఖ అధిపతి ఆమోదించి ఆర్థికశాఖకు పంపించాలని తెలిపింది. ఈ మేరకు ఉద్యోగుల వివరాలన్నీ ప్రతినెలా అప్‌లోడ్ అయ్యేలా చూడాలని అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులకు ప్రభుత్వం సూచించింది.

### పేట్రేగిపోతున్న...

# మట్టి మాఫియా



- అండగా మండలాధికారులు.
- గుట్టలను తవ్వి వెంచర్లకు తరలింపు.

**టీ మీడియా, అక్టోబర్ 18,నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి మండల పరిసరాల్లోని గుట్టలు, ప్రభుత్వ భూములను, రైతులకు చెందిన గైరాన్ భూములను అధికార పార్టీ ముఖ్య నేతలు అడ్డగోలుగా తవ్వుకొని అమాంతం మింగేస్తున్నారు. భారీ వృక్షాలు గట్లతో కూడిన గుట్టను తవ్వి పర్యావరణానికి తీరని హాని కలిగిస్తున్నారు. తమ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ప్రకృతి సంపదను దోచుకొని సొమ్ము చేసుకుంటున్నారని స్థానిక రైతులనుండి ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. వీటిపై తరచూ ఫిర్యాదులు అందుతున్నా సంబంధిత రెవిన్యూ, పోలీస్ మండల స్థాయి అధికారులు వారిని పట్టించుకోవడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. గత నెల 8న గుట్టలను మింగుతున్న ఘనులు అనే శీర్షికన విజయక్రాంతిలో ప్రచురితమైన వార్త కథనంపై ఉన్నతాధికారులకు సైతం తప్పుడు నివేదికలు పంపినట్లు తెలిసింది. దీంతో అధికార పార్టీకి చెందిన బడా లీడర్లు మరింత రెచ్చిపోయి అడ్డగోలుగా మట్టి దందాకు తెరలేపారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా జాతీయ పక్షులు నెమళ్ళు, జీవరాసులు రైతుల పంట పొలాలు, గ్రామాలు, రోడ్లపైకి వస్తున్నాయని సామాన్యులు వాపోతున్నారు. భారీ గుట్టలను సైతం రాత్రి పగలు తేడా లేకుండా భారీ హిటాచీలు, జెసిబిల సాయంతో తవ్వి టిప్పర్లు, సమీప రైతుల పంట పొలాల మీదుగా తరలిస్తూ పంటలను కూడా నష్ట పరుస్తున్నారని వాపోతున్నారు. పెద్దకొత్తపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 460 లో బండి కాశన్న, బండి ఎల్లమ్మ రైతులకు చెందిన సుమారు మూడు ఎకరాల పంట పొలంలో బారీగా గోతులు తీసి ఎర్రమట్టిని తరలించినట్లు రైతులు వాపోయారు. సాగుకు పనికి రాకుండా అడ్డగోలుగా తవ్వినట్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని వాపోయారు. గత రెండు నెలలగా ఈ తంతు నడుస్తున్నప్పటికీ రెవెన్యూ, మైనింగ్ అటవీ శాఖలతోపాటు పోలీసు అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో సామాన్య రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికార బలం పరపతి ఉపయోగించి అధికార పార్టీలోని మంత్రి జూపల్లి అనుచరులే ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు ఆయా పంట పొలాల రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు ఓట్లు వేస్తే గెలిచిన సింగిల్ విండో డైరెక్టర్లే రైతుల పంట పొలాలను ధ్వంసం చేస్తూ అడ్డగోలుగా ఎర్రమట్టిని తవ్వుకుంటున్నా ఎవరూ స్పందించకపోవడంతో రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు తాసిల్దార్ శ్రీనివాసులను వివరణ కోరగా ఫోన్ లైన్ లో అందుబాటులోకి రాలేదు.

## రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం



**టీ మీడియా, అక్టోబర్ 18, రాజాపూర్:** రాష్ట్రస్థాయి 69వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాలికల వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు శనివారం మండలంలోని తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్రీడా పోటీలలో పాల్గొనేందుకు తెలంగాణ ఉమ్మడి జిల్లాలకు చెందిన 10 జట్లు క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి. కార్యక్రమంలో భాగంగా బాలానగర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థినులు, రాజాపూర్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్, నృత్య ప్రదర్శనలు అహుతులను ఆకట్టుకున్నాయి.రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన 12 మందితో కూడిన రెండు జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన రెండు జట్లు నవంబర్ 13,14,15 న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరుగు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శారద బాయి, ఎంఈఓ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎంఈఓ మంజుల,జనం పల్లి శశికళ రెడ్డి, శేఖర్ గౌడ్, బచ్చిరెడ్డి, యాదయ్య, వెంకటేష్, రామకృష్ణ గౌడ్,సత్యనారాయణ గౌడ్,కృష్ణయ్య,నరేష్,యాదగిరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ వ్యాప్తంగా....

# బీసీ బంద్



డిపోలకేపరిమితమయ్యాయి. బంద్ సందర్భంగా హైదరాబాద్ లోని జేబీఎస్, ఎంజీబీఎస్ వద్ద బీసీ నాయకులు ఆందోళనకు దిగారు. మహాత్మాగాంధీ బస్ స్టేషన్ వద్ద బస్సులు నిలిచిపోయాయి. బస్ స్టేషన్ ఆవరణలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో తమ నిరసనను తెలియజేశారు.మహాత్మా గాంధీ బస్టాండ్ వద్ద బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఎంజీబీఎస్ ఎగ్జిట్ గేట్ వద్ద బస్సులు బయటికి వెళ్లకుండా బీసీ నేతలు అడ్డంగా కూర్చుని నినాదాలు చేశారు. ఉదయం 9 గంటలకు ఎంజీబీఎస్ వద్ద మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్ యాదవ్ తదితరులు బీసీ బంద్‌కు మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొనున్నారు. ఎనిమిదిన్నర గంటలకు ఎంజీబీఎస్ కి చేరుకొని బీసీ బంద్‌కు బీఆర్ఎస్ నేతలు మద్దతు తెలపనున్నారు. బంద్ సందర్భంగా బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోవటంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఎమ్మెల్యేలు సైతం పలుచోట్లు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుటమాజీ మంత్రి జోగు రామన్న బైఠాయించారు. ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నిర్మల్ జిల్లా భైంసా డిపో ముందు బీసీ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు నిరసన తెలిపారు. అటు ఖమ్మంలోనూ బంద్ కొనసాగుతోంది.విద్యాసంస్థలకు యాజమాన్యాలు సెలవు ప్రకటించాయి. బంద్‌కు వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా మద్దతు తెలిపాయి. అయితే అత్యవసర సర్వీసులకు మాత్రం బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు.

### ఆర్టీసీకి రూ. కోటి నష్టం

బీసీల బంద్‌తో ఆర్టీసీకి సుమారు కోటి రూపాయలకు వరకు నష్టం వాటిల్లింది. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు నిర్వహించిన బంద్‌తో బస్సులన్నీ హనుమకొండ బస్ స్టేషన్‌కు పరిమితయ్యాయి. సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులన్నీ బస్టాండ్‌ల్లోనే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. తెల్లవారుజాము నుంచే డిపోల నుంచి బస్సులను బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఆర్టీసీకి ప్రతిరోజు సుమారు రెండు కోట్లకుపైగా ఆదాయం వచ్చేది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బస్సులను నడిపించకపోవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆర్టీసీకి సుమారు కోటి వరకు నష్టం జరిగినట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజింగ్ డైరెక్టర్ డి.విజయభాను తెలిపారు.

### కిందపడిపోయిన వీహెచ్

హైదరాబాద్ అంబర్‌పేటలో కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ.ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా ఒక్కసారిగా కిందపడిపోయిన వీహెచ్వెంటనే పైకి లేపి సపర్యలు చేసిన నాయకులు.

### కవిత కొడుకు బంద్‌లో

బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం బీసీ ఐకాస ఇచ్చిన పిలుపుతో ఇవాళ తెలంగాణ బంద్ కొనసాగుతోంది. రాష్ట్రంలో అత్యవసర సేవలు తప్ప మిగతా రంగాలపై బంద్ ప్రభావం కనపడింది. బంద్‌కు అన్ని పార్టీలు మద్దతు ప్రకటించి, కీలక నేతలు ఇందులో పాల్గొన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, ఆమె కుమారుడు ఆదిత్య కూడా బంద్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. దీంతో ఆదిత్య రాజకీయాల్లో ఎంట్రీ ఇస్తారని జరుగుతున్న ప్రచారంపై కవిత స్పందించారు.తాను ధర్నా కార్యక్రమానికి వెళ్తుంటే ఎక్కడికి వెళ్తున్నావు? అని తనను ఆదిత్య అడిగాడని కవిత చెప్పారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ఫోన్ నెంబర్ హ్యాక్

### డబ్బులు పంపించాలంటూ మెసేజ్ లు..



**టీ మీడియా, అక్టోబర్ 18, దేవరకద్ర :** డబ్బులు ఎలాగైనా లాక్కోవడమే లక్ష్యంగా హ్యాకర్లు ప్రముఖుల ఫోన్ నెంబర్లను కూడా హ్యాక్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఫోన్ నెంబర్ ను హ్యాక్ చేసి పలువురికి డబ్బులు పంపించాలని వాట్సప్ ద్వారా ఎంఎంఎస్ చేశారు. ఈ విషయాన్ని వెంటనే గమనించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మీడియాకు సమాచారం అందించారు. తమ నెంబర్ ను ఎవరో హ్యాక్ చేసి డబ్బులు అడుగుతున్నారని ఎవరు కూడా పంపించకూడదని తెలిపారు. హ్యాక్ చేసిన అంశం సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు.

## బిజెపి ద్వంద వైఖరి విడ్డూరం

### -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**టీ మీడియా అక్టోబర్ 18 వనపర్తి ప్రతినిధి :** కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్రంలో ఓ లాగా కేంద్రంలో మరో లాగా వ్యవహరించడం తగదని రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్కు మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం డబల్ ఇంజన్ సర్కార్ దొంద వైఖరి ఇట్టే అర్థమవుతుందనిఇప్పటికైనా ఈ ద్వంద వైఖరిని విడనాడి 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు

బంధు కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా యూకో బ్యాంక్ చౌరస్తా గాంధీ చౌక్, డాక్టర్ బాలకష్టయ్య రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బందులో కమ్యూనిస్టు పార్టీలు

**టీ మీడియా అక్టోబర్ 18 వనపర్తి ప్రతినిధి :** అక్టోబర్ 18న రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బందు లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఎం,సిపిఐ,సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో దగ్గర బందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం బ్యాంకులు బందు చేయించడం, విద్యాసంస్థలు, షాపులు బందు చేయించడం జరిగింది . ఈ బంధు కార్యక్రమంలో బిసి సంఘాలు,కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ,బందులో పాల్గొన్నాయి. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమేష్, చిన్న కురుమన్న,పృథ్వి నాదం,గోపాలకృష్ణ,ఎత్తం శివ, కుతుబ్,మహేష్,విష్ణు,చందు, రాజేష్, సిపిఎం నాయకులు డి కురుమయ్య, గంధం మదన్, బాలరాజు,వీరేందర్, పుల్లయ్య,మద్దిలేటి, ఉమా, సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

## బంద్ కు మద్దతు తెలిపిన బి ఆర్ ఎస్



**టీ మీడియా అక్టోబర్ 18 వనపర్తి ప్రతినిధి :** బీసీల 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంఘాలు బంధు కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ బంధు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ,పలుస రమేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,లు పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుసరమేష్ గౌడ్ .పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి బండారు కృష్ణ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ కంచరవి, అలేఖ్య తిరుమల్ కంచరవి భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి ,జానంపేట శ్రీనివాసులు సూర్యవంశం గిరి, ఇమ్రాన్ఇమ్రాన్ జాత్రు నాయక్ జోయెబ్, డాక్టర్ డానియల్, మంద రాము ,సయ్యద్ జహంగీర్, సూర్యవంశం, ముని కుమార్, బొడ్డుపల్లి సతీష్ కుమార్, నందిమల్ల సుబ్బు, కొమ్ముల శ్రీను, గాన్నోజ్ మోహన్ చారినందిమల్ల రమేష్, రైతు నాయకులు పేట తిరుపతయ్య, తోట శ్రీను, జానకి రాములు, యాదయ్య జీప్ శ్రీను,రఘు, పోతులపల్లి వెంకటేష్, బజార్ నాయుడు, మహబూబ్, గంధం కృష్ణయ్య తదితరులు పాల్గొని బంధు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## అక్రమ ఇసుక రవాణా..

### నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

**టీ మీడియా, అక్టోబర్ 18,మాగనూరు :** నారాయణపేట జిల్లా మాగనూరుమండలంలో అక్రమంగా ఇసుక రవాణా జోరందుకుంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. మండల కేంద్రంతో పాటు వర్కూరు, నేరడగం, అడవి సత్యారం, పెగడబండ, మంది పల్లి, గజరం దొడ్డి గ్రామ శివారులో ఉన్న పెద్ద వాగు నుంచి ఇసుక కాంట్రాక్టర్లు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అడ్డగోలుగా ఇసుక దోచుకుంటున్నారు.రాత్రి అడిగే వారు లేకపోవడంతో వందల ట్రాక్టర్లు వాగులో దించి ఇష్టానుసారంగా ఇసుక తరలించి రూ.4 వేల నుంచి రూ. 5 వేల ఒక ట్రాక్టర్ చొప్పున ఇసుక అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నట్లు గ్రామస్థులు ఆరోపించారు. శనివారం ఉదయం నేరడగం పరివాహక ప్రాంతమైన పెద్ద వాగు నుంచి ఉదయం 6 గంటల నుండి ఏడు ట్రాక్టర్లతో మక్తల్ మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్వహణ కోసం ఇసుక అక్రమంగా తరలిస్తుండగా జిల్లా ఎస్పీకి కొందరు ఫిర్యాదు చేశారు.ఎస్పీ ఆదేశాల మేరకు రెండు ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లను రెండు ఖాళీ ట్రాక్టర్లను మాగనూరు పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ నేడుగం గ్రామానికి చెందిన కురువ లక్ష్మప్ప , ఆకుల కథల్ సాబ్, ఎర్ర బుజ్జప్ప, సురేష్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుకు రవాణాకు పాల్పడితే ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ సురేష్ కుమార్ హెచ్చరించారు.

## శబరిమల ప్రధాన పూజారిగా ఈడీ ప్రసాద్...

## 22న రాష్ట్రపతి ముర్ము రాక



**టీమీడియా , అక్టోబర్ 18 , శబరిమల :**కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ప్రధాన పూజారిగా ఈడీ ప్రసాద్ ఎంపికయ్యారు. ఆయన స్వగ్రామం త్రిసూరు జిల్లాలోని చాలకుడి. సంప్రదాయ పద్ధతిలో డ్రా విధానంలో మేల్‌సంతిని ఎంపిక చేశారు. ఇవాళ ఉదయం 8 గంటలకు సన్నిధానంలో ప్రధాన పూజారి ఎంపిక ప్రక్రియ జరిగింది. ప్రస్తుతం ఆరేశ్వరం శ్రీ ధర్మ శాస్త ఆలయంలో ప్రసాద్ పూజారిగా చేస్తున్నారు. పాండలం రాచ కుటుంబానికి చెందిన కశ్యప వర్మ ఆధ్వర్యంలో శబరిమల మేల్‌సంతి డ్రా జరిగింది. శబరిమల మేల్‌సంతి ఎంపిక ప్రక్రియను పాండలం రాచ కుటుంబీకుల చిన్నారులతో చేపట్టాలని 2011లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం డ్రా నిర్వహించారు. కశ్యప్ ప్రస్తుతం అయిదో గ్రేడ్ చదువుతున్నాడు. నెదర్లాండ్స్‌లోని అల్మేర్‌లో ఆ పిల్లోడు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.మల్లికాపురం ఆలయానికి మేల్‌సంతిగా ఎంజీ మను నంబూతిరి ఎంపికయ్యారు. పాండలం రాచ కుటుంబానికి చెందిన మైథిలీ అనే నాలుగో తరగతి చదువుతున్న చిన్నారి డ్రా తీశారు. శనివారం తెల్లవారుజామున 5 గంటలకు శబరిమల ఆలయాన్ని తెరిచారు. మలయాళ మాసం తులం తొలి రోజు ఇవ్వాళే. అక్టోబర్ 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. శబరిమల అయ్యప్పను దర్శించుకోనున్నారు. ఆమె రాక సందర్భంగా శబరిమలలో అక్టోబర్ 22వ తేదీన భక్తులకు ఆంక్షలు విధించనున్నారు.




## బిసి ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిరసన

**టీ మీడియా, అక్టోబర్ 18, మేడ్చల్:**42% రిజర్వేషన్ పై కోర్టు స్టే ఇచ్చినందుకు బీసీ జేఏసీ పిలుపు మేరకు 18 వ తేదీ బంధు సందర్భంగా శనివారం జీడిమెట్ల డిపో దగ్గర బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ , నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, సికింద్రాబాద్ రీజినల్ సెక్రటరీ మాచిని క్రిష్ణ,డిపో అధ్యక్షులు కోల రాజు డిపో సెక్రటరీ ముద్దం మహేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్ , బి ఎం ఎస్ రాజు,నాగరాజు, చంద్రయ్యా, వెంకటేష్ గీత ఉమాదేవి కృష్ణాబాయి డిపో కార్మికులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# విడాకులు, అనారోగ్యం అన్నీ పబ్లిక్‌గానే జరిగాయి

## నాపై ఎన్నో ట్రోల్స్ వచ్చాయి

**టీమీడియా , అక్టోబర్ 18 , హైదరాబాద్ :** టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తన అందం, అభినయం, నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. 'ఏమాయ చేశావే' చిత్రంతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే ప్రేక్షకులను మాయ చేసింది సమంత . ఆ తర్వాత వరుస సినిమాలతో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళం భాషల్లో వరుసగా సినిమాలు చేస్తూ బిజీ బిజీగా మారిపోయింది. అయితే, సామ్ తన వ్యక్తిగత జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే.

నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకోగా.. ఆ బంధం ఎక్కువ రోజులు నిలవలేదు. మనస్పర్థల కారణంగా నాలుగేండ్లకే విడాకులు తీసుకున్నారు. విడాకుల అనంతరం మయోసైటిస్ బారిన పడ్డారు సామ్. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలను కూడా కొన్నిరోజులు పక్కన పెట్టారు. ఇప్పుడిప్పుడే మళ్లీ తెరపై కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో విడాకులు, అనారోగ్యం, ట్రోలింగ్స్‌పై సమంత స్పందించారు.

### నేనేమి పర్ఫెక్ట్ కాదు..



'నా జీవితంలో జరిగిన ప్రతి చిన్న విషయం అందరికీ తెలుసు. ఏది జరిగినా అది ప్రజల సమక్షంలోనే జరిగింది. విడాకుల విషయంలో కానీ, హెల్త్ విషయంలో కానీ.. అన్ని పబ్లిక్‌గానే జరిగాయి. నేను ఎంతో స్ట్రగుల్ ఫేస్ చేశాను. ఆ సమయంలో సోషల్ మీడియాలో నాపై ఎన్నో ట్రోల్స్ వచ్చాయి. ఎవరికి నచ్చినట్లు వాళ్లు జడ్జిమెంట్స్ ఇచ్చారు. అథెంటిసిటీ అనేది ఓ గమ్యస్థానంగా నేను భావించట్లేదు. ఇది కొనసాగుతూనే ఉంటుంది. నా జీవితంలో ప్రతీది సెట్ కాలేదు. కానీ నేను దాని గురించి మాట్లాడగలుగుతున్నాను. నేనేమి పర్ఫెక్ట్ కాదు.. ఒప్పుకుంటాను. నేనూ కూడా చాలా తప్పులు చేశాను. వాటి నుండి గుణపాఠం కూడా నేర్చుకున్నాను. కానీ ఇప్పుడు నేను బెటర్‌గా ఉండడానికి ప్రయత్నిస్తున్నాను' అంటూ సమంత చెప్పుకొచ్చారు.

### జీవితం కష్టంగా ఉండేది..

ఇక సినిమాలకు రాకముందు తన కుటుంబ పరిస్థితి గురించి సామ్ ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను ఓ సాధారణ కుటుంబం నుంచి వచ్చినట్లు తెలిపారు. జీవితం కష్టంగా ఉండేదన్నారు. 'నేను ఓ సాధారణ కుటుంబం నుంచి వచ్చాను. జీవితం కష్టంగా ఉండేది. తిండి కోసం కూడా నా కుటుంబం ఎన్నో కష్టాలు పడింది. ఒక్కసారిగా పేరు, డబ్బు, ఖ్యాతి వచ్చాయి. కానీ వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియలేదు. అవి నాకు ఓ లక్ష్యాన్ని గుర్తు చేశాయి. ఆ లక్ష్యం వైపుగానే అడుగులు వేశాను. నిజాయితీ అనేది మన పెంపకం మీద ఆధారపడుతుంది. దానికి దూరమైతే మనలో అస్థిరత వస్తుంది' అంటూ సామ్ చెప్పుకొచ్చారు.

ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక సినిమాల విషయానికి వస్తే.. సామ్ ఇటీవలే 'శుభం' అనే సినిమాతో నిర్మాతగా మారి సక్సెస్ అందుకున్న విషయం తెలిసిందే. ఇందులో ఒక కీలకమైన పాత్రలో కూడా నటించింది. అలాగే తన సొంత బ్యానర్‌లో 'మా ఇంటి బంగారం' అనే సినిమా చేస్తోంది. అలాగే బాలీవుడ్‌లో 'రక్తబ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తోంది.

# ఓర్నాయనో.. చిట్టీలు కడుతున్నారా

## 15 కోట్లు వసూలు చేసిన దంపతులు

**టీమీడియా , అక్టోబర్ 18 ,మేడ్చల్ :** వైద్య వృత్తిలో కొనసాగుతున్నారుగా.. అని ఎవ్వరికి అనుమానం రాలేదు.. వాళ్ల దగ్గరకు వచ్చే పేషెంట్స్, చుట్టుపక్కల వారికి చిట్టీలు వేస్తున్నామని పరిచయమయ్యారు.. అధిక వడ్డీ వస్తుందని, ఒకేసారి చిట్టీల డబ్బులు తీసుకోవచ్చంటూ అందరినీ.. నమ్మించారు.. ఇలా లక్షలు వసూలు చేసి.. కొట్లు పోగేశారు. ఆ తర్వాత కిలాడీ లేడి జంట ఒక్కసారిగా అక్కడి నుంచి జంప్ అయ్యారు. ఈ విషయం తెలుసుకుని బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఓ జంట చిట్టీల పేరుతో భారీ మోసానికి పాల్పడిన ఘటన హైదరాబాద్ నగరంలోని నిజాంపేట్‌లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. రేష్మ, అలీ అనే దంపతులు.. నిజాంపేట బండారీ లేఅవుట్‌లో 'రేష్మ క్లినిక్" పేరుతో వైద్యులుగా చలామణి అవుతున్నారు.. అయితే.. చిట్టీల పేరుతో 100 మందికి పైగా వ్యక్తుల నుంచి దాదాపుగా రూ.15 కోట్ల మేర వసూలు చేశారు.. ఒక్కొక్కరి నుంచి 50, 10 లక్షలు వసూలు చేశారు. అయితే.. ఇటీవల చిట్టీల కాలం పూర్తయినప్పటికీ, డబ్బులు ఇవ్వడం లేదు.. దీంతో బాధితులు రోజూ వారి దగ్గరకు వెళ్లి ప్రశ్నిస్తున్నారు..

ఈ క్రమంలోనే.. అనుమానంతో బాధితులు క్లినిక్ వెళ్లి చూడగా.. దంపతులు అప్పటికే అదృశ్యమయ్యారు. దీంతో మోసపోయామని గ్రహించిన 42 మంది బాధితులు బాచుపల్లి పోలీసులను




ఆశ్రయించారు. రేష్మ, అలీ దాదాపుగా.. బాధితుల నుంచి సుమారుగా రూ.15 కోట్లు వసూలు చేసినట్లు విచారణలో తేలిందని.. అధిక లాభాల పేరుతో ప్రజలను మోసం చేశారని పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. పోలీసులు రేష్మ-అలీ దంపతుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. కాగా.. పెద్దమొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరగడంతో ఈ కేసును %జుఉఔ%కు బదిలీ చేయనున్న బాచుపల్లి పోలీసులు తెలిపారు.

వైద్య వృత్తిలో కొనసాగుతున్నారుగా.. అని ఎవ్వరికి అనుమానం రాలేదు.. వాళ్ల దగ్గరకు వచ్చే పేషెంట్స్, చుట్టుపక్కల వారికి చిట్టీలు వేస్తున్నామని పరిచయమయ్యారు.. అధిక వడ్డీ వస్తుందని, ఒకేసారి చిట్టీల డబ్బులు తీసుకోవచ్చంటూ అందరినీ.. నమ్మించారు.. ఇలా లక్షలు వసూలు చేసి.. కొట్లు పోగేశారు. ఆ తర్వాత కిలాడీ లేడి జంట ఒక్కసారిగా అక్కడి నుంచి జంప్ అయ్యారు. ఈ విషయం తెలుసుకుని బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఓ జంట చిట్టీల పేరుతో భారీ మోసానికి పాల్పడిన ఘటన హైదరాబాద్ నగరంలోని నిజాంపేట్‌లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. రేష్మ, అలీ అనే దంపతులు.. నిజాంపేట బండారీ లేఅవుట్‌లో 'రేష్మ క్లినిక్" పేరుతో వైద్యులుగా చలామణి అవుతున్నారు.. అయితే.. చిట్టీల పేరుతో 100 మందికి పైగా వ్యక్తుల నుంచి దాదాపుగా రూ.15 కోట్ల మేర వసూలు చేశారు.. ఒక్కొక్కరి నుంచి 50, 10 లక్షలు వసూలు చేశారు. అయితే.. ఇటీవల చిట్టీల కాలం పూర్తయినప్పటికీ, డబ్బులు ఇవ్వడం లేదు.. దీంతో బాధితులు రోజూ వారి దగ్గరకు వెళ్లి ప్రశ్నిస్తున్నారు..ఈ క్రమంలోనే.. అనుమానంతో బాధితులు క్లినిక్ వెళ్లి చూడగా.. దంపతులు అప్పటికే అదృశ్యమయ్యారు. దీంతో మోసపోయామని గ్రహించిన 42 మంది బాధితులు బాచుపల్లి పోలీసులను ఆశ్రయించారు. రేష్మ, అలీ దాదాపుగా.. బాధితుల నుంచి సుమారుగా రూ.15 కోట్లు వసూలు చేసినట్లు విచారణలో తేలిందని.. అధిక లాభాల పేరుతో ప్రజలను మోసం చేశారని పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. పోలీసులు రేష్మ-అలీ దంపతుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. కాగా.. పెద్దమొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరగడంతో ఈ కేసును %జుఉఔ%కు బదిలీ చేయనున్న బాచుపల్లి పోలీసులు తెలిపారు.

## 'క్రెడిట్ కార్డు ఈ ఎం ఐ

# కట్టేందుకు చేతిలో డబ్బు లేదా

## అయితే మీ బిల్లు మేం కట్టేస్తాం'

**టీ మీడియా ,అక్టోబర్18 , హైదరాబాద్ :** శ్రావణ్? దసరా పండక్కి ఆన్?లైన్?లో డిస్కౌంట్? వస్తుందని రూ.50 వేలు పెట్టి వాషింగ్? మెషిన్? కొన్నాడు. దాన్ని క్రెడిట్? కార్డు ద్వారా తీసుకున్నాడు. ఆ బిల్లును తర్వాత నెలలో కట్టాలి. కానీ ఆ సమయానికి అతడి వద్ద అంత మొత్తంలో డబ్బులు లేవు. దీంతో అతడు తన స్నేహితులకు ఫోన్? చేసినా లాభం లేకపోవడంతో బైక్?పై రోడ్డు మీద వెళుతుండగా క్రెడిట్? కార్డుల బిల్లులు, బకాయిలు కేవలం 1.59 శాతం వడ్డీతో చెల్లిస్తామనే బోర్డు కనబడింది. వెంటనే అక్కడికి వెళ్లి వడ్డీనే




చెల్లించి పూర్తి చెల్లింపు చేశాడు. దీంతో అతడికి ఒక సమస్య నుంచి విముక్తి కలిగింది. ఈ వ్యాపారం ప్రస్తుతం ట్రెండింగ్?లో ఉన్న సరికొత్త బిజినెస్? ట్రిక్?.వీరు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారి అవసరాలే పెట్టుబడిగా భావించి కొంత మొత్తం తీసుకొని బిల్లులను చెల్లిస్తారు. అప్పులపై నెలవారీగా కట్టాల్సిన ఈఎంఐలు, క్రెడిట్?కార్డు బకాయిలు, ఇతర బిల్లుల వంటివి నిర్ణీత గడువులోగా చెల్లించడానికి డబ్బులేనివారి అవసరాలే ఆసరాగా చూసే ఇలాంటి వడ్డీ వ్యాపారం చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పలుచోట్ల తాము క్రెడిట్? కార్డుపై తక్షణం నగదు ఇస్తామని ఏకంగా బోర్డులు సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు వారు నెలవారీగా రూ.వందకు రూ.2 వరకూ వడ్డీ వసూలు చేస్తున్నారు.

ఉదాహరణకు, ఒక ప్రముఖ ప్రభుత్వ బ్యాంకు క్రెడిట్? కార్డుపై రూ.50 వేల కొనుగోలు బకాయిని నిర్దేశిత గడువులోగా చెల్లించలేదు. దీంతో రూ.1,300 జరిమానాతో పాటు, అదనంగా వడ్డీని వసూలు చేస్తోంది. ఇప్పుడు పుట్టుకొస్తున్న వడ్డీ వ్యాపారులు ఆ వ్యక్తి నుంచి నెల వడ్డీ రూ.1000 తీసుకుని క్రెడిట్? కార్డు బిల్లును చెల్లించేస్తున్నారు. ఇలా చేయడం వల్ల జరిమానాలో రూ.300తో పాటు వడ్డీ భారం కూడా తప్పుతోందని కొందరు రుణాలు చెల్లించేవారు అంటున్నారు.ఏదైనా వస్తువు కొన్నప్పుడు ఆ బిల్లు మొత్తం ఒకేసారి చెల్లించకుండా నెలవారీగా ఈఎంఐ పద్ధతిలో చెల్లించవచ్చని బ్యాంకులు ఊరిస్తూ ఉంటాయి. ఒక్కోసారి ఆర్థిక పరిస్థితి తారుమారైతే ఈఎంఐలు కట్టలేక కొందరు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇలానే హైదరాబాద్? వనస్థలిపురానికి చెందిన భాను అనే యువకుడు నెలకు రూ.25 వేల చొప్పున జీతం వచ్చే ప్రైవేటు ఉద్యోగం చేశాడు. ఇప్పుడు అది మానేసి క్రెడిట్? కార్డు, ఇతర బిల్లుల చెల్లింపుల వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల నెలకు రూ.50 వేలకు పైగా ఆదాయం వస్తుందని చెబుతున్నారు. ఇంట్లోనే కూర్చుని ల్యాప్?ట్యాప్? ద్వారా తెలిసిన వారికి ఆన్?లైన్?లో సంప్రదిస్తూ బిల్లుల చెల్లింపుల వ్యాపారం చేస్తున్నట్లు వివరించాడు.


### 42-48 శాతం వార్షిక వడ్డీ వసూలు :

క్రెడిట్? కార్డు వినియోగించినప్పుడు ఆ బిల్లులో కనీస మొత్తాన్ని నిర్దేశించిన గడువులోగా చెల్లించకపోతే అతడిని బ్యాంకు ఎగవేతదారుల జాబితా(ఎన్?పీఏ)లో చేర్చుతాయి. ఈ బకాయిపై 42-48 శాతం వార్షిక వడ్డీ వసూలు చేస్తుంది. ఈ జాబితాలో చేరినవారిని డిఫాల్టర్?గా చూపిస్తూ లోన్లు వంటివి రాకుండా చేస్తాయి. ఈ నేపథ్యంలో గడువులోగా చెల్లించడానికి పలువురు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

# కేరళలో భారీ వర్షాలు

## ముల్లపెరియార్ డ్యామ్ గేట్లు ఎత్తివేత

**టీమీడియా , అక్టోబర్ 18 , తిరువనంతపురం:** ఈశాన్య రుతుపవనాల వల్ల కేరళలో వర్షాలు కురుస్తున్నాయి. విస్తరంగా కురుస్తున్న వానల వల్ల అనేక జిల్లాల్లో అప్రమత్తత ప్రకటించారు. 9 జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరో వైపు ముల్లపెరియార్ డ్యామ్‌లో నీటమట్టం వేగంగా పెరుగుతోంది. ఆ డ్యామ్‌లో సుమారు 137 ఫీట్ల మేర నీరు చేరుకున్నది. మొత్తం 13 గేట్లు తెరిచినట్లు సమాచారం అందుతోంది. ప్రస్తుతం ఆ డ్యామ్ నుంచి 5వేల క్యూసెక్కుల నీటిని రిలీజ్ చేస్తున్నారు. తర్వాత పరిస్థితిని బట్టి నీటి విడుదలను పెంచే అవకాశాలు ఉన్నాయి. పెరియార్ నదికి ఇరు వైపు ఉన్న ప్రజల్ని అప్రమత్తంగా ఉంచాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు



జారీ చేశారు. ఫ్లడింగ్ ఉండే ప్రదేశాల్లో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆపరేషన్స్ ఇడుక్కి సబ్ కలెక్టర్‌కు అప్పగించారు. ఇడుక్కిలోని అనేక ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఆ జిల్లాలో వర్షం అధికంగా ఉన్నది. వండిపెరియార్ వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉంది.

# రామసేనుడు, హరిసేనుడు..

- పూయించిన సీఎం రేవంత్ రెడ్డి
- గ్రూప్-2 అభ్యర్థులకునియామక పత్రాలు



చ వా డ బో తు న్నా రు .. అంటూ ఓ కథ వినిపించారు.

త్రిలింగ దేశం అని ఒక దేశం ఉండేది. ఆ దేశానికి రాజు చంద్రసేనుడు. ఆ చంద్రసేనుడికి ఒక కొడుకు, అల్లుడు ఉన్నారు. రామసేనుడు, హరిసేనుడు. రామసేనుడికి ఒకటే కోరిక. ఎట్లన్నా చేసి ఆ చంద్రసేనుడిని కింద పడేసి అందులో కూర్చోవాలని. దాని కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేశాడు. ఇంట్లో అమ్మతో చెప్పించాడు, భార్యతో చెప్పించాడు, చుట్టాలతో చెప్పించాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా జరగలేదు. చూసి చూసి ఏం చేయాలి అని ఆలోచన చేస్తుంటే.. ఆయనకు హరికర వేణుగోపాల రావు అనే పెద్ద మనిషి ఎదురయ్యాడు. నా కోరిక నెరవేరడం లేదు, ఏం చేయాలి అని అంటే.. ఇలా అయితే కుదరదు. నువ్వు గట్టిగా తపస్సు చేయి. తపస్సు చేస్తే దేవుడు ప్రత్యక్షం అవుతాడు. దేవుడిని కోరుకుంటే నీ కోరిక నెరవేరేలా ఉందని సూచన చేశాడు.

సరే మంచిది అని వెతికితే.. ఆదిలాబాద్ లో వెయ్యి ఊడల మర్రి కనిపించింది. ఇదైతే బాగుంటుంది తపస్సుకి అనుకుని రామసేనుడు అక్కడికి వెళ్లి వెయ్యి ఊడల మర్రి కింద కూర్చుని కఠోరమైన తపస్సు చేశాడు. తంత్రాలన్నీ చదువుతుంటే త్రిలింగ దేశంలోని అందరికీ నిద్ర లేని పరిస్థితులు వచ్చాయి. ఈలోపల హరిసేనుడికి పొన్నం ప్రభాకర్ లాంటి మిత్రుడు చెప్పాడు.. మీ బావమరిది అక్కడ తపస్సు చేస్తున్నాడు.. కుర్చీ పోయేలా ఉంది.. మరి నీ సంగతి ఏంటి అన్నాడు.ఇదేదో ప్రమాదం వచ్చేలా ఉందని.. ఆయన కూడా అక్కడికే వెళ్లాడు. బావమరిది ఏం చేస్తున్నాడో చూద్దామని. బావమరిది మర్రి చెట్టు కింద కూర్చుని కఠోరమైన తపస్సు చేస్తున్నాడు. బావ కొంచెం తెలివిగల వాడు. దేవుడు అనే వాడు పై నుంచి కిందకు వస్తాడు కదా అని మర్రి చెట్టు ఎక్కి దాని మీద ఆయన కూడా తపస్సుకి కూర్చున్నాడు. దేవుడు వస్తా వస్తా ఫస్ట్ నా దగ్గరికే వస్తాడు కదా అని. మనమే ముందుగా దేవుడితో మాట్లాడదామని. ఆయన కూడా మర్రి చెట్టు ఎక్కి కూర్చుని కఠోరమైన తపస్సు చేశాడు.

**ఒక కన్ను పొడిచేయాలని దేవుడిని కోరాడు.**

ఇక దేవుడికి కూడా నిద్రకు భంగం కలిగి. వీళ్ల సంగతి ఏంటో చూద్దాం అని వచ్చాడు. వచ్చేటప్పుడు మధ్యలో హరిసేనుడు కనిపించాడు. ఏం భక్తా ఏమి నీ కోరిక అని అడిగాడు. హరిసేనుడికి అనుమానం వచ్చింది. నేను ఏం కోరినా కింద తన బావమరిది ఏం కోరతాడో తెలీదు. ఏం లేదు దేవుడా.. నాకు ఒక కన్ను పొడువు అని అడిగాడు. ఇంత తపస్సు చేసింది నీ కన్ను పొడిపించుకోవడానికా అని దేవుడు అడిగాడు. దాని వెనుకున్న మతలబు నేను చెబుతాను కదా.. నువ్వు నా కన్ను పొడువు అని హరిసేనుడు అన్నాడు. అతడి కోరిక మేరకు ఒక కన్ను పొడిచాడు.ఆ తర్వాత దేవుడు కిందకి వచ్చాడు. రామసేనుడు దగ్గరికి. బావమరిదికి బావ మీద అనుమానం. నీ కోరిక ఏంటని రామసేనుడిని అడిగాడు దేవుడు. అసలే మనకు తెలివి తక్కువ, ఎక్కువ ఆలోచన చేస్తే అనవసరమైన నష్టం అని భావించిన అతడు.. మా బావ ఏం అడిగాడో దానికి రెండింతలు నాకివ్వు అని కోరాడు. దేవుడు ఈయన రెండు కళ్లు పొడిచేశాడు.

**ఆయనకు ఒక కన్ను లేదు, ఈయనకు రెండు లేవు..**

హరిసేనుడికి ఒక కన్ను లేదు, రామసేనుడికి రెండు కళ్లు లేవు. దేవుడు వెళ్లిపోయాక ఇద్దరూ కలుసుకున్నారు. ఇలా జరిగిందేమిటి అని బాధపడ్డారు. ఓ పెద్ద మనిషి దగ్గరికి వెళ్లారు. ఆయనకు ఒకటి లేదు, నాకు రెండు లేవు.. మా పరిస్థితి ఏంటని అడిగారు. శుక్రవారం మక్కా మసీదుకి వెళ్లండి, శనివారం బిర్లా టెంపుల్ కి పోండి, ఆదివారం మెదక్ చర్చి దగ్గరికి పోండి.. అక్కడ మెట్ల మీద కూర్చుంటే వచ్చే వాడు పోయే వాడు ఏదో ఒకటి ఇస్తాడని చెప్పాడు. నీకు రెండూ లేవు నువ్వు నడవలేవు.. నువ్వు నన్ను నీ భుజాల మీదకు ఎత్తుకో నీకు దారి చూపిస్తుంటా.. నడుచుకుంటూ పో.. అని బావ.. బావమరిది భుజాల మీద ఎక్కాడు" అంటూ కథ చెప్పి నవ్వులు పూయించారు సీఎం రేవంత్ రెడ్డి.